


# ప్రతి పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ పార్టీ.. చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**ప్రజా స్వరం నార్సింగి ఏప్రిల్ 21**

ప్రతీ పేదోడి స్వంత ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధి లోని నర్సంపల్లి కు చెందిన వట్టెపు సిద్దిరాములుకు మంజూరు అయి గ్రామంలో నిర్మాణం పూర్తి అయిన తొలి ఇందిరమ్మ ఇంటికి సోమవారం నిర్వహించిన గృహ ప్రవేశ కార్యక్రమంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెరుకు మాట్లాడుతూ లబ్ధిదారుడు స్వీయ పర్యవేక్షణ లోనే తన ఇంటి నిర్మాణం జరిగేలా నేరుగా లబ్ధిదారుకే ఐదు లక్షలు ఇస్తున్నామని అన్నారు. 2029 వరకు స్వంత ఇల్లు లేని పేదోడు ఉండకూడదన్న లక్ష్యం తో కాంగ్రెస్ పార్టీ నిబద్ధత తో పని చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి నిధులను సిద్దిపేట నాయకులు తరలించుకుని వెళ్లారని విమర్శించారు. గత ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి కి అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కి సమానం అని, అందుకే వచ్చే మరో పది ఏళ్లు కూడా కాంగ్రెస్ పార్టీ కి అధికారంలో ఉంచడం ప్రజల బాధ్యత అని అన్నారు. గృహప్రవేశం చేస్తున్న పరివారానికి శాలువాతో సన్మానించి చెరుకు శుభాకాంక్షలు తెలిపారు. తమ స్వంత ఇంటి కల నెరవేర్చినందుకు సిద్ధిరాములు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహాయం అందించిన చెరుకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపల్లి సర్పంచ్ కొండాపురం భాగ్యలక్ష్మి రాజేశ్వర్ గౌడ్, ఉప సర్పంచ్ బొమ్మగారి ప్రభాకర్, పార్టీ గ్రామ అధ్యక్షులు అన్వర్ నార్సింగి ఉప సర్పంచ్ రాజేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు అంచనూరి రాజేష్, చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు, మైనారిటీ నాయకులు రఫీక్, జహీర్, సీనియర్ నాయకులు బాలరాజు గౌడ్, గోవర్ధన్, సుధాకర్, బాబగౌడ్, రాజేశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..

ఎమ్మెల్యే శ్రీగణేశ్

**సికింద్రాబాద్,ఏప్రిల్ 21 (ప్రజాస్వరం):**

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. మంగళవారం పికెట్‌లోని తన కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 29 మంది అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లకు ఆయన స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల వివరాలతో పాటు పౌష్టికాహార పంపిణీ సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకే ప్రభుత్వం ఈ ఫోన్లను అందజేస్తోందన్నారు. అనంతరం 'పోషణ మాసం' పోస్టర్లను ఆవిష్కరించారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి డాక్టర్ జె. స్వప్న, బ్లాక్ కోఆర్డినేటర్ సరిత పాల్గొన్నారు.

**తిరుమలగిరి చెరువు బ్యూటీఫికేషన్ పనుల పరిశీలన**

ఎమ్మెల్యే శ్రీగణేష్ తిరుమలగిరి చెరువు సుందరీకరణ పనులను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రూ. 10 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనుల్లో భాగంగా సివిల్ వర్క్స్, వాకింగ్ ట్రాక్ నిర్మాణ తీరును ఆయన పర్యవేక్షించారు. పనుల్లో నాణ్యత పాటించాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. చెరువు చుట్టూ పచ్చదనం, ఆధునిక లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తీసుకున్న ఎమ్మెల్యే, అభివృద్ధి విషయంలో తన పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.

**బాక్స్ క్రికెట్ కోర్టు ప్రారంభం:**

తిరుమలగిరిలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ కోర్టును ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే శారీరకంగా, మానసిక దృఢత్వం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన క్రీడా సదుపాయాలు కల్పిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.



# దేశ అభివృద్ధి కి మహిళా పాత్ర ముఖ్యం...

- **మహిళ బిల్లు పై కాంగ్రెస్ వక్ర బుద్ధి....**
- **హైడ్రా పేరు తో పేదలను భయభ్రాంతులు...**
- **మహిళ రిజర్వేషన్ కు డిల్మిటేషన్ కు లింక్ లేదు....**
- **బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇంచార్జీ చీకోటి ప్రవీణ్ కుమార్....**

**మెదక్ ఏప్రిల్ 21 (ప్రజా స్వరం)**

ఏ దేశమైన అభివృద్ధి చెందాలంటే మహిళల పాత్ర ముఖ్యమని, మహిళ రిజర్వేషన్ బిల్లు కు బీజేపీ పార్టీ కట్టుబడి ఉందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇంచార్జ్ చీకోటి ప్రవీణ్ కుమార్ అన్నారు. మెదక్ జిల్లా కేంద్రం బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇంచార్జ్ చీకోటి ప్రవీణ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ భారతదేశాన్ని ప్రపంచ చిత్రపటంలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారన్నారు. మోడీ భారతదేశం అభివృద్ధి చెందాలని మహిళా లకు 33 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని రిజర్వేషన్ బిల్లు పెట్టడం జరిగిందని, ఆ బిల్లు ఆమోదం కాకపోవడం తో ఆరోజున బ్లాక్ డేగా పరిగణిస్తున్నామన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కు కాంగ్రెస్, ఇండియా కూటమి అడ్డు చెప్పి తమ వక్రబుద్ధి బయట పడిందని అన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లు వల్ల సౌత్ ఇండియా కు ఎలాంటి అన్యాయం జరగదని, ఎక్కువ సీట్లు డిలిమిటేషన్ బిల్లు కు మహిళ బిల్లు కు లింక్ పెట్టి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏ పని చేయాలన్నా కమిషన్ ఇస్తేనే పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో హైడ్రా పేరు తో పేదలను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తుందని, ఈ హైడ్రా ద్వారా పెద్దోళ్ల ఇల్లు ఎక్కడ కూల్చడం లేదని మరి ముఖ్యంగా ఓవైసీ కి సంబంధించిన ఫాతిమా కళాశాలను ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. గత పది ఏళ్లలో కెసిఆర్ ఎలా అయితే మాటలతో మభ్యపెట్టి ఎలా అయితే దోచుకున్నారో ఈ ఐదేళ్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మభ్య పెట్టీ దోచుకునే ప్రయత్నం చేస్తారే తప్ప అభివృద్ధి జరగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లపై దృష్టి సారించాలని అన్నారు. మహిళలు ఇవన్నీ సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ చేసిన దురాలోచన లను మహిళ ల పట్ల చూస్తున్న చిన్న చూపును ప్రతి ఒక్క మహిళ గమనించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్, రంజిత్ రెడ్డి, మహిళ మోర్చా నాయకురాలు మల్లికా, సర్పంచ్ లు బెండ వీణ, శైలజ, కౌన్సిలర్ లు పబ్బ రాజమణి, శంకర్, జిల్లా కార్యదర్శి మహేశ్వరి, మీడియా ఇంచార్జ్ సంగీత, మౌనిక, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, నాయకులు లావణ్య, రాములు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.











# పంట నష్టపోయిన రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.. మాజీ జెడ్పీటిసి కృష్ణారెడ్డి

**ప్రజా స్వరం నార్సింగి ఏప్రిల్ 21**

ఆదివారం కురిసిన వడగళ్ల వాన, అకాల భారీ వర్షంతో నార్సింగి, చేగుంట మండలల్లో పెద్ద ఎత్తున నష్టం జరిగిన వరి పంట పొలాలను మాజీ జడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, వల్లభపూర్ సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, వ్యవసాయ విస్తరణ అధికారిని హరిత తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వడగళ్ల వాన, అకాల భారీ వర్షానికి వల్లూరులో ప్రాథమిక అంచనాల ప్రకారం 510 ఎకరాలు, నార్సింగి లో మూడు గ్రామాలలో 538 ఎకరాలలో వరి పంట 80 శాతం దెబ్బతిని వడ్లను కళ్లాలలో ఆరబోసినట్టుగా చెల్లల్లోనే వడ్లు పూర్తిగా రాలిపోయాయని అన్నారు. మిగిలిన పంటను కోసినా కోతల ఖర్చులు కూడా రైతులకు భారం అయ్యేలా పరిస్థితి ఉందని అన్నారు. రెండు మూడు రోజులలో పంట చేతికి వస్తుందని ఆనందంలో ఉన్న రైతుల పై ప్రకృతి కన్నెర్ర చేసి రైతుల కళ్ళలో కన్నీళ్లను మిగిల్చింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంచార్జి మంత్రి వెంకటస్వామి ప్రభుత్వం నుంచి రైతులకు వెంటనే నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, ఆపదలో ఉన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారిని మాట్లాడుతూ వల్లూరు లో 510 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశామని, ఇంకా క్షేత్ర స్థాయిలో పరిశీలనలో చేస్తున్నామని, రెండు మూడు రోజులలో పక్కా గణాంకాలు వస్తాయని అన్నారు. ఇప్పటి వరకు 150 రైతుల నుంచి ఫారం లు స్వీకరించామని, వీటిని పై అధికారులకు పంపి వారి సూచనల మేరకు చర్యలు ఉంటాయని తెలిపారు. రైతులు ఎండాకాలంలో వరి పంట కోసం 1010 రకాలైన దొడ్డు రకం ధాన్యాన్ని ఎంచుకుంటే అవి వడగళ్ల వాన, అకాల వర్షాలకు తట్టుకుని రైతులకు నష్టం జరగదని సూచించారు. ఈ సందర్భంగా పంట నష్ట పోయిన రైతులు తమ గోడును వెళ్లబోసుకుంటూ కంట తడి పెట్టిన తీరు చూపరుల మనస్సును కలచి వేసింది. పెంటవ్వ అనే మహిళా రైతు కన్నీరు పెడుతూ తనకు ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారని, భర్త ఇటీవలే మరణించడంతో తానే స్వయంగా ఎకరన్నర పొలంలో అప్పులు చేసి మారి వరి పంట వేశానని, పంట చేతికి అంది వచ్చినాక వడ్లు పూర్తిగా నేల రాలాయనీ, ఇప్పుడు తానేం చేసి కుటుంబాన్ని పోషించాలి, అప్పులు ఎలా తీర్చాలి అని బాధ పడుతూ తనకు ఆత్మహత్యే శరణ్యం అని విలపించారు. చలించిన మాజీ జడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి పెంటవ్వ కు ఆర్థిక సహాయం అందించి, పెంటవ్వ కుటుంబానికి తాను, సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి, గ్రామస్థులు అందరూ అండగా ఉంటామని, ధైర్యంగా ఉండి పిల్లలకు ఉన్నత చదువులు చదివించి వారి ఉన్నత భవిష్యత్తు కోసం ఆలోచించాలని ధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో వల్లూరు పంచాయతీ కార్యదర్శి సువర్ణ, ఉప సర్పంచ్ రామచందర్, మాజీ ఉప సర్పంచ్ రామచందర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, పార్టీ నాయకులు సంపత్ రెడ్డి, కందరి నవీన్, రాజు పంతులు తదితరులు పాల్గొన్నారు.





